# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 20, జూన్, 2015

స్వచ్ఛ హైదరాబాద్ పై ఎంసిఆర్‌హెచ్ఆర్‌డిలో శనివారం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, అధికారుల సమావేశం జరిగింది. కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, హైదరాబాద్‌కు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు పాల్గొన్నారు.

- ➢ డిల్లీ, నాగ్‌పూర్ నగరాల్లో పర్యటించి వచ్చిన అనుభవాలను ఎమ్మెల్సీ జాఫ్రి, ఎమ్మెల్యే లక్ష్మణ్ వివరించారు. ఈ రెండు నగరాల్లో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ అవలంభించిన పద్ధతులు చెప్పారు.
- ➢ భవన నిర్మాణాలు, కూల్చివేతల సందర్భంగా వచ్చే శిథిలాలను క్రమ పద్ధతిలో సేకరించడంతో పాటు, వాటిని తిరిగి ఉపయోగించే పద్ధతులు అవలంభించాలని సమావేశం నిర్ణయించింది.
- ➢ నగరంలో చెత్త సేకరణ పనిని ఇతర సంస్థలకు అప్పగించకుండా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలోనే జరపాలని అందరూ ఏకగ్రీవంగా నిర్ణయించారు.
- ➢ శిథిలాల తొలగింపు, వ్యర్థాల తొలగింపు, చెత్త సేకరణ తదితర అంశాల నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రజాప్రతినిధుల కమిటీలు ఏర్పాటు అవుతుంది.
- ➢ నగరంలో 77 నాలాల నిర్వహణ, మురికి నీటి కాల్వల నిర్వహణపై ప్రజా ప్రతినిధుల సబ్ కమిటీ వేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. కమిటీ చేసిన సిఫారసులను ప్రభుత్వం యధాతథంగా స్వీకరించి, చర్యలు తీసుకుంటుంది. మురికి నీరు, సబ్బులు, షాంపులు, సర్ఫ్‌లు అన్నీ మూసి నదిలోనే కలుస్తున్నాయి. ఆ మలిన నీటిని కూడా ట్రీట్ చేయాల్సిన అవసరం ఉందని సిఎం కెసిఆర్ అన్నారు. ఆ నీటిని డబుల్ ట్రీట్ చేయడం వల్ల వాడడానికి కూడా వీలవుతుంది. ప్రస్తుతం ప్రతిరోజు 700 మిలియన్ లీటర్ల సీవరేజిని ట్రీట్ చేయగలుగుతున్నారని, మరో 600 ఎంసీడిలు ట్రీట్ చేయగలిగితే మూసిని శుభ్రమైన నీటితో ప్రవహించేలా చేయవచ్చని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచి

నీళ్లు ఇవ్వడానికి ఏమి చేయాలనే విషయంపై కూడా కమిటీ నియమించాలని సిఎం చెప్పారు. సీవరేజి, మంచినీరు, నాలాల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీలు వేయాలని సిఎం చెప్పారు.

- కూరగాయల మార్కెట్స్, మాంసాహార మార్కెట్స్, చేపల మార్కెట్లు, వధ శాలలు నగరంలో చాలా కావాలి. చెత్త వేయడానికి, మార్కెట్లు నిర్మించడానికి స్థలం సేకరించాలి. నగరంలో మల్టి లేవల్ పార్కింగ్ స్థలాలు నిర్మించాలని సిఎం చెప్పారు. వీటిపై కమిటీలు వేయాలి. కమిటీ నివేదిక ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది.
- ప్రజాప్రతినిధులతో ఇప్పటికే నియమించిన కమిటీలు ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రభుత్వం ముందుకు పోతుంది. డిల్లీ, నాగపూర్ పర్యటనల తర్వాత వచ్చిన అనుభవాలను కూడా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడానికి ఉపయోగించుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు.
- హైదరాబాద్‌లో ప్రస్తుతం ఐదు జోన్లు ఉన్నాయని, వాటి సంఖ్యను పెంచాలనీ, అవసరమైన మేరకు సిబ్బందిని నియమించాలని, సఫాయి కర్మచారుల జీతాలు పెంచాలని సిఎం చెప్పారు.
- మంచినీటి సరఫరా, నాలాల నిర్వహణ, చెత్త సేకరణ, శిథిలాల తొలగింపు, సీవరేజి, డంప్‌యార్డులు, అర్బన్ హెల్త్‌సెంటర్స్ ఈ ఏడు అంశాలపై ఆరు ప్రత్యేక కమిటీలు నియమించుకోవాలని, ఈ కమిటీలు ప్రతివారం సమీక్ష నిర్వహించుకునీ, ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సిఫారసులు చేయాలని సిఎం చెప్పారు. మౌలిక సదుపాయాల కోసం కూడా ఓ కమిటీ వేయాలని నిర్ణయించారు.
- నగరంలోని అర్బన్ హెల్త్‌సెంటర్స్‌ని జిహెచ్‌ఎంసి పరిధిలోనే నిర్వహించాలని సిఎం ఆదేశించారు.
- స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలు అమలు చేసేందుకు నిధులు మంజూరు చేస్తామని సిఎం చెప్పారు.
- హైదరాబాద్ నగరంలో 200 మోడల్ మార్కెట్లు, 50 మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్సులు, 175 బస్ బేలు, 50 మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్, 36 గ్రేవ్ యార్డులు, 36 చెరువుల ఆధునీకరణ, సుందరీకరణ, 2 లక్షల ఇండ్లు, 18 దోబీ ఘాట్స్, 150 పార్కుల అభివృద్ధి, 1000 ప్లే గ్రౌండ్స్ అభివృద్ధి, 1000 జిమ్స్ అభివృద్ధి, 1000 ఇ.లైబ్రరీల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, దశల వారీగా వీటి నిర్మాణం చేస్తామని ముఖ్యమంత్రి కేసిఆర్ స్పష్టం చేశారు.

- హైదరాబాద్ నగరానికి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మంచినీళ్ల కోసం కోటా ఇస్తామని సిఎం చెప్పారు.
- నల్లా కనెక్షన్ల కోసం డబ్బులు కట్టిన వారికి వెంటనే కనెక్షన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.
- రంజాన్ మాసం సందర్భంగా నగరంలోని అన్ని ముస్లిం ప్రార్థనాలయాలకు మౌలిక సదుపాయాల కల్పించాలనీ, మసీదు పరిసరాలను శుభ్రం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ పనులను నేనే స్వయంగా పర్యవేక్షిస్తానని ముఖ్యమంత్రి అన్నారు.
- రాజకీయాలకు అతీతంగా నగరంలోని అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి కేసిఆర్ చెప్పారు. హైదరాబాద్ నగరాన్ని అందరం కలిసి అద్భుతంగా తీర్చిదిద్దుతామని పిలుపిచ్చారు. రాజకీయాలను పక్కకు పెట్టి అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు నగర అభివృద్ధి కోసం ఒక చోట చేరడం చారిత్రక ఘట్టమని సిఎం చెప్పారు. స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, ప్రజల్లో ఈ నగరాన్ని పరిశుభ్రంగా వుంచుకోవాలనే సంకల్పం కలిగిందన్నారు. ప్రజా ప్రతినిధులు మోటివేటర్లుగా వ్యవహరించి ప్రజల భాగస్వామ్యంతో నగరాభివృద్ధి చేయాలన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం